

...జీవితంలో ఇప్పుడే నాయుడు పెళ్ళాన్ని తప్ప లోకంలో తనకు దేం దీన అర్థం తెలిసిందో రొంటిమిట్లో లు గీకి చేటి అది టీ కొట్లో ఫైవ్ స్టార్ హోటల్ మేడల్లో తిరుగుతుంటాను బెజవాడ బాబాయికీ, యితనికీ చాలా పోలికలున్నాయి దగ్గర యా బూతులు ప్రాక్టీస్ చేస్తున్న వాళ్ళు కొంతమంది గొప్ప గొప్ప విషయాలు గొప్ప భాషలో మాట్లాడినా బూతులు మాట్లాడుతున్నట్టే వుంటుంది. కొంతమంది బూతులు మాట్లాడుతున్నా జీవితంపై వ్యాఖ్యలు చేస్తున్న శ్లోకాల్లా వుంటాయి. బూతు ఒద్దిలో ఉంటుందనుకుంటాను. ఆ టీ కొట్లో నాయుడూ, టీ, కావలసినంత విశ్రాంతిగా వొచ్చినవాళ్ళు కూచోడానికి ఒళ్ళలూ...

ఒళ్ళలమీద సెటిలయ్యాక బెజవాడ్లో జరిగిన సాహిత్య సభల విశేషాలడిగారు మిత్రులు. అలా మొదలైంది చర్చ-కథలమీదికీ, కథా శిల్పం మీదకీ.

చర్చ, అభిప్రాయాల ప్రకటన తీవ్ర స్థాయికి చేరుకుంటున్న దశలో కథా ప్రయోజనం, శిల్పం దృష్టిలో పెట్టుకుని తాము విన్న లేక చదివిన కథల్లో తమకు నచ్చిన కథ నొకదాన్ని వరుసగా అందర్నీ చెప్పమని జీవనమూర్తి కోరాడు. ఆయన మెత్తగా కోరే కోరిక అర్థరేగదా.

వెంకట్రావు మరో సగం టీ తాగి, సిగరెట్టు వెలిగించి, చాలాసేపు ఆలోచించి, చాలాసేపు ఓ కథ చెప్పాడు. ఆయన అంతకుముందు వెలిబుచ్చిన అభిప్రాయాలకీ, ఆయన చెప్పిన కథకీ సంబంధం లేదని తిరిగి చర్చ మొదలయింది.


# డైమెన్షన్

## నగ్నముని

ఈ చర్చ ఇంతలో తేలదని గ్రహించి నావంక చూశారు జీవనమూర్తి—నా కథ చెప్పమని. నేను ఎన్నో కథలు విన్నాను ఎన్నో కథలు చదివాను. ఏ కథ చెప్పాలి? ఏది చెప్పినా మరిన్ని మంచి కథలకు అన్యాయం జరుగుతుంది. ఇంతలో తళుక్కున మెరిసింది గుంటూర్లో నా కథానుభవం. అత్యల్పం. కానీ శిల్పంలో మాత్రం ఆ కథ అనల్పమని నా కనిపించింది.

ఆ రాత్రి నాకా కథ చెప్పిన కథకుడి వయస్సు పదిహేడేళ్ళు.

గుంటూరు పనిమీద వెళ్ళాను. రెండ్రోజులున్నాను. రెండు పగళ్ళు, రెండు రాత్రుళ్ళు—మా బంధువులింట్లో. నేను




అదే చెప్పాను.

o o o

దాదాపు ఎనిమిదేళ్ళ క్రిందట, ఓ రాత్రి పూట భోజనం చేసి పడుకోబోయేముందు నేనో చిన్న కథ విన్నాను. అది నన్నెంతో ఆశ్చర్యపరచిన కథ ప్రపంచ ప్రసిద్ధమైన ఏ కథకూ అది తీసిపోదని నాకప్పుడే అనిపించింది. ఆ కథ చెప్పడానికి తీసుకునే సమయం, రాస్తే కాగితంపై పట్టే స్థలం గుంటూరొచ్చి మరెక్కడున్నా దీంతో నన్ను తన్నెంత పన్నేసే దూరపు బంధువు ఒకాయనున్నాడు అక్కడ. మేం బంధువులుగా కలుసుకున్నా, స్నేహితులుగా ఎక్కువగా కలిసిపోయాం, అభిప్రాయాల దృష్ట్యా. మరెక్కడున్నా గానీ, బజార్లో పట్టుబడిపోతే సంజాయిషీ యిచ్చుకోడం, నానా అవస్థా పడి తిరిగి మా బంధువుల ఇంటికి వాల్చడం, యీ గొడవంతా దేనికని తిన్నగా వస్సు

దిగి ఆయనింటికే వెళ్ళిపోయాను.

ఆయనా, ఆయన భార్యా చాలా ఆపేక్ష మనుషులు. వాళ్ళకో మూడేళ్ళ బాబు, నెలల పాప. ఈ మూడేళ్ళవాడే మన కథా రచయిత. వాళ్ళు గాక ఆ గృహస్థునికున్న ముసలి తల్లి, ముసలి తండ్రి (ఆయన దగ్గరు) వెరసి నాలుగు నిండు, రెండు అరటిక్కట్ల సంసారం. రెండు గదులనిపించుకునే గదులు, గృహిణి మాత్రమే పట్టే వంటిల్లు. ముసలి దంపతులు మాట్లాడుకుంటూ పడుకోడానికి వీలుగావున్న వరండా—మూల బాయిలరు, ఒక గదిలో ఉయ్యాల మంచం, పనికొచ్చీ పనికిరాని అనేక సామాన్లు (మధ్య తరగతి కొంపల్లో పనికొచ్చే సామాను కంటే పనికిరానిసామానే ఎక్కువ వుంటుంది గదా) మరో గదిలో గోడకు ఆన్చిన రెండు మంచాలూ, మూల స్టూలుపై ఒద్దికగా పేర్చిన పక్క బట్టలు, రెండు చాపలూ, గోడలకి దేవుళ్ళ కేలండర్లూ, వాటి పక్కనే ఫోటోల్లోంచి నుంచునీ, కూచునీ బుద్ధిగా చూస్తున్న తలపాగలూ, కోట్లూ, బేసర్లూ వడ్డాణాలూ - ఆ ఫోటోల్లోని మనుషులు ఆ ఇంట్లోనే వుంటూ ఏదోపని మీద పొరుగూరు వెళ్ళినట్లుగా వుంది తప్ప వాళ్ళంతా శాశ్వతంగా వెళ్ళిపోయినట్లుగా లేదా వాతావరణం.

మొదటి రాత్రి ఎటువంటి సంఘటనా లేకుండానే గడిచిపోయింది. ఇంట్లో అటూ యిటూ బంతిలా తిరిగి ఆ మూడేళ్ళ బాబుని దగ్గరికి తీద్దామంటే వాడు పడనివ్వలేదు. నేను ఎంత గోముగా పిలిచినా, నన్ను విలన్లా చూస్తున్నాడు.

రెండో రోజు రాత్రి మేం అంతకుముందులాగే మంచాల గదిలోనే భోంచేశాం. తండ్రి పక్కనే బుద్ధిగా కూచుని భోంచేశాడా కుర్రాడు. చేతులు తుడుచుకుని కిళ్ళీకి, సిగరెట్లకి బయటికి వెళ్ళాం కబుర్లు చెప్పుకుంటూ. ఇంటికి తిరిగొచ్చేప్పటికి మంచాలు వాల్చి, పక్కలు వేసి సిద్ధంగా వున్నాయి. ఒక చిన్న మంచం, మరోటి కాస్త పెద్దది. అదినాకు, నేను అతిథిని గదా. మంచాల మీదే కూచుని కబుర్లు కొనసాగించాం నేనూ, మా బంధువూ. అతను గుంటూరు రాజకీయ జాగ్రఫీ చెబుతున్నాడు. ఇంతలో వంటింట్లో, గిన్నెల చప్పుళ్లు దాటి మాటలు కాస్త పెద్దవైనై. కుర్రాడూ, వాళ్ళమ్మా, ఆ కుర్రాడింకా పడుకోనందుకి తల్లి విసుక్కుంటోంది. ఆ విసుగు మా మాటలవరకూ రావడంతో, తండ్రి ఆ కుర్రాణ్ణి కొట్టడానికో, కోప్పడ్డానికో కోపంగా లేచాడు. నేనతన్ని వారించి, పక్క గది గుమ్మం దగ్గరికి వెళ్ళి, "బాబూ ఇలా రా" అని పిలిచాను, కుర్రాడు—తలెత్తి నావంక చూశాడు గాని ఒక్క అంగుళం కదల్లేదు. వాళ్ళమ్మ లేచి, "చూడండన్నయ్యా. కథ చెబితేగాని పడుకోడు, రోజూ యిదే వరస" అని టూకీగా చెప్పేసింది అసలు గొడవేమిటో. "నే కథ చెబుతా రా బాబూ" అన్నాను. కుర్రాడు అపనమ్మకంగా నా వంక చూశాడు. "వెళ్ళు నాన్నా, మామయ్యగారికి బోలెడు కథలొచ్చు, చెబుతారు వెళ్లు" అంది వాళ్ళమ్మ.

కుర్రాడిలో కాస్త కదలిక వచ్చింది. ఈ లోగా నేను చేతితోనూ, తలతోనూ రమ్మని సైగ చేస్తూ నమ్మించడానికి ప్రయత్నించాను. నెమ్మదిగా కుర్రాడు కదిలొచ్చాడు. అతని చెయ్యి నా చేతుల్లోకి తీసుకుని, నా మంచం వరకూ నడిపించుకొచ్చి, నా మంచంమీద పడుకుంటేనే కథ చెబుతానన్నాను. పట్టీని ఆనుకుని పక్కన చేరాడు. నేను దగ్గరకి లాగి, దుప్పటి యిద్దరికీ గుండెలవరకి కప్పి-నీపేరేమిటి బాబూ? అన్నాను, ఎలా మొదలెట్టాలో తెలీక.

"కిరణ్" అన్నాడు గట్టిగా.

"కిరణ్ నాకు చాలా కథలొచ్చు. అయితే నువ్వు ముందు నాకో కథ చెబితే ఆ తర్వాత నేనో కథ నీకు చెబుతా" అని

## ఊహలు

ఊహల రెక్కలు కట్టి
ఉత్సాహంతో పైకెగురితే
వసవాలు తుపాకులై
కోపంగా నేలకూల్చాయి

పద్మ

పంతు పెట్టాను.

"ముందు నువ్వు చెప్పు" అన్నాడు.

"నువ్వు కాదు, మీరు—అనాలి వెధవా" అన్నాడు వాళ్ళ నాయన

"నువ్వూరుకో" అని అతన్ని వారించి "నేనే ముందు చెబుతాలే, అయితే ఆ తర్వాత నువ్వు తప్పకుండా చెప్పాలి, సరేనా, అందుకు ఒప్పుకుంటేనే చెబుతా" అన్నాను.

"ఊఁ" అన్నాడు కిరణ్ నెమ్మదిగా.

రాజుగారు, ఏడుగురు కొడుకులూ వేటకెళ్ళడం కథ మొదలెట్టాను.

"ఈ కథ నాకు తెలుసు—, ఇంకోటి చెప్పు" అన్నాడు కిరణ్, దొంగని పట్టుకున్నట్టు

"పూర్తిగా విను. నీకు తెలిసిన కథలో ఒక చేపే ఎండదు ఇందులో ఏడు చేపలూ ఎండవు" అని తిరిగి మొదలు పెట్టి, అతనికి అర్థమయ్యేలా చెప్పడానికి ఎన్నో కష్టాలు పడి—పదాల్తో, శబ్దాల్తో, సైగల్తో, యాక్షన్‌తో నీటిలో చేపలున్న చేపల్లా సి.ఐ.ఏ., కె.జి.బి.లు ఆయా దేశ రాజకీయాల్లో ప్రవేశించి ఎలా నిజమైన చేపల్ని నీటి బయటకు వేస్తాయో, నీళ్లు ఎండిపోయేలా చేస్తాయో అన్వయించి చెప్పాను. కిరణ్ మధ్య మధ్య చిన్న చిన్న ప్రశ్నలు వేస్తూ చెప్తేనే కాదు, శ్రద్ధతో కూడా చాలా శ్రద్ధగా కథ విన్నాడు.

ఎప్పుడు నిద్రలోకెళ్ళాడో—మా బంధువు పెట్టే గురక బ్యాగ్రౌండ్ మ్యూజిక్‌గా మారిపోయింది.

"ఊఁ. ఇంక నువ్వు కథ చెప్పు" అన్నాను.

కాసేపు ఆలోచించాడు. కథ చెప్పనా అని మళ్ళీ నేను అనడంతో— 'ఇంతి కథ' అన్నాడు చిటికంత అన్నట్లు రెండు వేళ్లు దగ్గరగా అదిమి చూపిస్తూ. 'పర్వాలేదు ఎంత కథైనా సరే, చెప్పు' అన్నాను. 'చాలా బుల్లి కథ' అన్నాడు తిరిగి—తర్వాత నేనెక్కడ అభ్యంతరం లేవదీస్తానో అనే అనుమానంతో.

"ఫర్వాలేదు. చెప్పు" అన్నాను.

కిరణ్ తన బుల్లి కథ చెప్పాడు.

"అనగనగా ఒక ఊళ్ళోనేమో ఒక బిస్కట్ల డబ్బా వుంది... ఒక పాపాయేమో డబ్బా దగ్గరకెళ్ళి - "డబ్బా డబ్బా, నాకో బిస్కత్తు యివ్వవా" అని అడిగింది. డబ్బాయేమో మూత తీసి, ఒక్క బిస్కత్తు యిచ్చింది. పాపాయేమో బిస్కత్తు తింటూ ఇంటికెళ్ళిపోయింది"

నేను ఆశ్చర్యంగా యింకా చూస్తూ వుంటే 'అయిపోయింది' అన్నాడు కిరణ్ నవ్వుతూ.

డబ్బాని ఒక పాత్రగా సూటిగా ప్రవేశపెట్టడం, ఆ వయసులో చిరుతిండిపై వుండే కోర్కెను ఆటలో కథా వస్తువుగా తీసుకోవడం, సంఘటనతో కూడి ప్రయోజనాన్ని సాధించిన పద్ధతి-ఇదంతా నాలో కొత్త రచనా రహస్యాలను ఆవిష్కరించినట్లనిపించింది.

○ ○ ○

నాయరు కూడా మా వెనక నుంచుని వింటున్నాడు.

"ఇది నిజంగా గొప్ప కథ. పిచ్చివాళ్ళూ, పసిపిల్లలు మాత్రమే చెప్పగల కథ. మహోత్కృష్టమైన కళావిర్భావం కూడా ఉన్మాదస్థితిలోనే జరుగుతుంది. ప్రయోజనాన్ని, నిరాడంబరత్వాన్ని బలమైన శైలిగా మలచడం, అనేక కోణాలు కలిగి వుండడం, కనపడని చేతుల్తో కొత్త కిటికీలు తెరవగలగడమే శిల్ప రహస్యం" అంటూ లేచాడు జీవనమూర్తి.